క్లుప్తంగా

20న మండల సర్వసభ్య సమావేశం

యద్దనపూడి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 20వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పులగం రజనీ అధ్యక్షతన జరిగే సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

గ్యాస్ లీకై ఇల్లు దగ్ధం



అగ్నికి ఆహుతైన గృహోపకరణాలు

బల్లికురవ: గ్యాస్‌లీకై మంటలు చెలరేగడంతో సామగ్రి దగ్ధమైంది. ఈ ఘటన గురువారం బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం గ్రామంలోని పోపూరి హనుమంతరావు ఇంట్లో ఆయన భార్య అంజమ్మ అమెరికాలో ఉన్న కొడుకు మురళీ వద్దకు వెళ్లేందుకు పిండి వంటలు తయారు చేస్తోంది. ఈక్రమంలో వంటగదిలో గ్యాస్‌లీకై మంటలు చెలరేగాయి. వంటగది, బెడ్‌రూమ్‌లోకి మంటలు చెలరేగటంతో కాలిపోయాయి. మంటల ప్రభావానికి గృహోపకరణాలు, ధాన్యం, ఏసీ, ఫ్రిజ్, పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని హనుమంతరావు తెలిపారు. ఇరుగుపొరుగు వారు మంటలు పక్క గృహాలకు వ్యాప్తి చెందకుండా అదుపులోకి తెచ్చారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నిత్యావసర సరుకులు అందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

వేటపాలెం: మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురంలో గల అనాథ వృద్ధశరణాలయానికి చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, సభ్యుడు టీ బాలగంగాధరరావు, అమరా వీరాంజనేయులు, దరియా సాహెబ్, వంగర పూర్ణచంద్రరావు, ఎం భాస్కరరావు, చెంగలరాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

బల్లికురవ: ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను పూర్తిచేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. గురువారం చెన్నుపల్లి గ్రామంలో విలేజ్‌హెల్త్ క్లీనిక్, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యత భవనాలను, జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గ్రామానికి 41 గృహాలు మంజూరు కాగా 14 గృహాలు మాత్రమే పూర్తివటంపై అసహనం వ్యక్తం చేశారు. వలంటీర్ల అటెండెన్స్ సక్రమంగా లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వృద్ధాశ్రమ ఏర్పాటు అభినందనీయం



వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్న నాట్స్ సంఘ అధ్యక్షుడు బాపయ్య చౌదరి

బల్లికురవ: ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్మించడం అభినందనీయమని బల్లికురవ సొసైటీ మాజీ అధ్యక్షుడు మలినేని గోవిందరావు అన్నారు. గురువారం గుంటుపల్లి గ్రామంలోని పోలేరమ్మ ఆలయంపక్కన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని ఆ సంఘ అధ్యక్షుడు బాపయ్య చౌదరి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభిచారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ప్రశాంత వాతావరణంలో ఆశ్రమం నిర్మించాలని ఆలయ ధర్మకర్త విన్నవిచంటతో వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తామని బాపయ్య చౌదరి అన్నారు. వృద్ధులకు అవసరమైన అన్నిసతులు కల్పిస్తామని చెప్పారు.

వెబ్‌సైట్‌లో కేజీబీవీ మెరిట్ జాబితా

ఒంగోలు: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 37 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ, ప్రిన్సిపాల్, పీఈటీ, పార్ట్‌టైమ్ పీజీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపీసీఎఫ్ఎస్ఎస్.కేజీబీవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీఈఓ పి.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోగా ఒంగోలులోని సమగ్ర శిక్ష కార్యాలయంలో రాతపూర్వకంగా తెలియజేయాలని స్పష్టం చేశారు.

విద్యార్థి దశ నుంచే

ఉన్నత లక్ష్యాలు అవసరం



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే కరణం



పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

- వైభవంగా 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమం
- పాల్గొన్న ఎమ్మెల్యే కరణం

చీరాల: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికోన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించినవారిని అభినందిస్తూ ప్రోత్సాహకాలను అందించడం శుభపరిణామమన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదవారికి విద్య భారం కాకూడదనే ఉద్దేశంతో విద్యావ్యవస్థలో అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, వసతిదీవెన, విద్యాదీవెన, నాడు–నేడు వంటి పథకాలతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. పదోతరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో పందిళ్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని విష్ణుప్రియ 591 మార్కులు సాధించగా విద్యార్థినికి రూ.15 వేలు నగదు చెక్కు, మెడల్, సర్టిఫికెట్ అందించారు. అలానే ద్వితీయ బహుమతి కేజీఎం స్కూల్ విద్యార్థిని భావనకు రూ.10 వేలు నగదు చెక్కును, తృతీయ బహుమతి ఈపూరుపాలెం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు గాయత్రి, జాహ్నవిలకు రూ.5 వేలు చొప్పున నగదు చెక్కులను అందించారు. అలానే ఇంటర్మీడియెట్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థినులు ఎంపీసీలో ఎస్కే రిజ్వానా, బైపీసీలో టి.శ్రీనాగవర్ష, హెచ్ఈసీలో కె.అవంతీదేవి, సీఈసీలో ఎం.ఇందులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బి.జైసన్‌బాబు, కౌన్సిలర్లు మామిడాల రాములు, బత్తుల అనిల్, కంపా అరుణ్, మల్లెల లలిత, కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, పార్టీ నాయకులు మల్లి రామకృష్ణ, తాడివలస దేవరాజు, మున్సిపల్ డీఈ ఏసయ్య, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



విద్యార్థినికి ప్రోత్సాహకం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గరటయ్య



పర్చూరులో నగదు బహుమతులను అందజేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

- మాజీ ఎమ్మెల్యే గరటయ్య

అద్దంకి: రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీసీహెచ్ గరటయ్య అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గరటయ్య మాట్లాడుతూ పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం భారం కాకుడదనే ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఉచితంగా జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. పాఠశాలలను నాడు నేడు పథకం ద్వారా ఆధునిక హంగులు తెచ్చారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని చెప్పారు. మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఆణిముత్యాల పథకంతో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.15 వేలు, ద్వితీయ స్థానానికి రూ,10 వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి రూ.5 వేలు ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి బహుమతి సాధించిన గొట్టిపాటి సృజన, జెడ్పీహెచ్ఎస్ చందలూరు (591), రెండో బహుమతి చలువాది నవ్యలక్ష్మి జెడ్పీహెచ్ఎస్ ఏల్చూరు (589), మూడో బహుమతి తస్నీరు లిఖిత ప్రకాశం ప్రభుత్వ బాలికల హైస్కూల్, అద్దంకి (587)లను నగదు బహుమతి, బ్యాడ్జి, సర్టిఫికెట్లతో సత్కరించారు. అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీలో గొల్ల స్రవంతి, బైపీసీలో ఎం గాయత్రిబాయి, హెచ్ఈసీలో బీ సురేష్, సంతమాగులూరు కళాశాలకు చెందిన ఎం డేవిడ్‌రాజు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎస్ భువనేశ్వరి, కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు రాఘవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరులో..

పర్చూరు (చినగంజాం): విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాలను అందుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి మదన్‌మోహన్‌శెట్టి అన్నారు. గురువారం స్థానిక వైఆర్ హైస్కూల్‌లో హెచ్ఎంలు ఈదర రాజశేఖర్ అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం నిర్వహించారు. పది ఫలితాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థుల్లో వలపర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పీ సుప్రజ (593), ఎం యశస్విని (588), ఎం పూజిత (586), చెరుకూరుకు చెందిన కే సుస్మిత (586)లకు నగదు బహుమతులను అందజేశారు.

ఇంటర్‌లో ఎంపీసీలో యద్దనపూడికి చెందిన విద్యార్థులు బాల త్రివేణి, బైపీసీలో డీ అనూష, ఎంఈసీలో నాగులపాలేనికి చెందిన జే ఫ్రైజీషెర్లిన్, బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో పర్చూరు ఉప విద్యాశాఖాధికారి ఆర్ శ్రీనివాసులు, ఎంపీపీ మేకా ఆనందకుమారి, ఎంఈఓలు సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్, వైస్ ఎంపీపీ పాలేటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటా సంతోషం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో నవరత్నాల పథకాలతో ఇంటింటా సంతోషాలు నింపారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం చీరాల మండలం బుర్లవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గ్రామంలోని వార్డులలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గ్రామాలలో ప్రజలకు సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తగు పరిష్కారం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, గవిని నారాయణ, పిట్టు బాలకృష్ణ, అబ్రహం, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళి, షేక్ మస్తాన్, మల్లి రామకృష్ణ, చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దిశయాప్ నమోదుపై స్పెషల్ డ్రైవ్



అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్



కారంచేడులో అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

చినగంజాం: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మండలంలో దిశయాప్ నమోదుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ఎస్సై కే సురేష్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు, మహిళలకు దిశ యాప్ ప్రయోజనాల గురించి వివరించారు. సుమారు 1200 అండ్రాయిడ్ ఫోన్లలో దిశ యాప్ నమోదు చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కారంచేడు: ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎస్సై జీ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం కారంచేడులో వాడరేవు–పిడుగురాళ్ల ప్రధాన రహదారిలో ప్రయాణించే ప్రయాణీకులకు దిశ యాప్, దిశ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

చీరాల అర్బన్: విత్తశుద్ధి చేయడం వలన పంటలో మేలు జరుగుతుందని బాపట్లలోని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఎం.విజయనిర్మల అన్నారు. గురువారం స్థానిక ముస్లిం ఖాదీఖానాలో చీరాల సబ్ డివిజన్‌లోని చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, ఎంపీఈవోలకు సామర్థ్యం పెంపుపై శిక్షణ నిర్వహించారు. వేసవి దుక్కులు చేయడం వలన నేల నీటి నిల్వ సామర్థ్యం పెరగడమే కాకుండా నేల లోపలి పొరలలో ఉండి పంటకు నష్టం చేసే చీడపీడల అవశేషాలు నశిస్తాయన్నారు. పశుసంవర్ధక శాఖ సంచాలకుడు ఎస్.చిట్టిబాబు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, పశువుల బీమా, రాయితీలు వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ బాపట్ల కో–ఆర్డినేటర్ ఎంసి ఓబయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.ఉషారాణి, ఏవోలు బి.ఉమామహేశ్వరరావు, భాస్కరరావు, ఎం.సరిత, ఉద్యానశాఖ అధికారి పి.ఆలేఖ్య, నీటిపారుదల శాఖ అధికారులు బి.ఆదిలక్ష్మి, బి.సంధ్య, బి.మురళీకృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి పి.జెన్నమ్మ, కావూరి రమణారెడ్డి తదితులు పాల్గొన్నారు.

పాఠశాల వ్యవస్థలో సమూల మార్పులు

వేటపాలెం: ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థలో సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమూల మార్పులు తీసుకోచ్చారని హెచ్ఎం భవనం రాణి అన్నారు. మండలం పరిదిలోని కఠారివారిపాలెం ఎంపీయూపీ పాఠశాల్లో జగనన్న విద్యాకానుక కిట్‌లు పంపిణీ గురువారం ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ అజయ్‌బాబు, ఎం షీలాదేవి, జ రవీంద్రబాబు, కట్టా సుబ్బారావు, జ సుబ్బారావు, జీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటింటా వైద్యంతో వృద్ధులకు మేలు

బల్లికురవ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలి ఫిజీషియన్ వైద్యంతో మంచాల్లో ఉన్న వద్దులు, శిబిరానికి రాలేని వారికి ఇంటింటికి వెళ్లి వైద్యసేవలు అందిస్తామని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి భూషణ్‌రావు తెలిపారు. గురువారం కెరాజుపాలెం గ్రామంలో 104 శిబిరంలో భాగంగా షుగరు, బీపీ, హెచ్‌బీ పరీక్షలతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాయంత్రం శిబిరానికి రాలేని వద్దులకు ఇంటింటికి వెళ్లి వైద్యసేవలు అందించారు.

బాలిక అదృశ్యంపై స్టేషన్లో ఫిర్యాదు

మార్టూరు: ఓ మైనర్ అదృశ్యమైన విషయమై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదయింది. ఎస్సై కే కమలాకర్ వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా సతపహండియా గ్రామానికి చెందిన స్వాధీన్ బిషోయ్ పద్మావతి ప్రధాన్ దంపతులు స్థానిక అమరావతి నూలు మిల్లులో కార్మికులుగా పని చేస్తూ అదే చోట బీ బ్లాక్ రూమ్ నెంబర్ 23లో నివాసం ఉంటున్నారు. వీరి 16 ఏళ్ల కుమార్తె ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయింది. కుమార్తె ఆచూకీ కోసం తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆమె తల్లిదండ్రులు బుధవారం రాత్రి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అమరావతి నూలు మిల్లులోనే కార్మికుడిగా పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన యువకుడు ధనుంజయ బెహరాపై అనుమానం ఉన్నట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తి నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పర్చూరు ఎస్ఈబీ సీఐ ముప్పాళ్ల యశోదరాదేవి గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నారు. సీఐ వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మిరియాల శ్రీను అనే వ్యక్తి అక్రమ మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో అధికారులు తనిఖీలు నిర్వహించి 20 బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వసంతోత్సవం



స్వామివారికి ఊయలసేవ నిర్వహిస్తున్న భక్తులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలం పమిడిపాడు పంచాయతీ పరిధిలోని కృష్ణంరాజువారిపాలెం (రెడ్డిపాలెం) గ్రామంలో కొలువైయున్న వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం జరిగి 16 రోజులు అయిన సందర్భంగా స్వామివార్లకు గురువారం వసంతోత్సవ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివార్లకు ఊయలసేవ చేశారు. కార్యక్రమంలో నాగరాజస్వామి పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: నియోజకవర్గంలో దేవరపల్లి కోటమ్మకు మంజూరైన రూ.35 వేల సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కును గురువారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, మించాల సాంబశివరావులు ఉన్నారు. అలానే మున్సిపాలిటీలో వార్డు సచివాలయాల ఎమినిటీ సెక్రటరీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు.

ఆశ వర్కర్లకు నియామక పత్రాలు అందజేత

మున్సిపాలిటీలోని పలు అంగన్‌వాడీల్లో ఎంపికైన వర్కర్లకు నియామపత్రాలు అందించారు. 20, 21 వార్డులకు చెందిన తుపాకుల నాగదుర్గ, సీహెచ్ గీత, మన్నేపులి ఇంద్రలకు ఆశ వర్కర్ పోస్టులు మంజూరు కాగా వీరికి గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, దాసరి రామకృష్ణ, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, డొక్కా రామ్ ప్రసాద్, అన్నం సతీష్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో ఆటపాటల విద్య



అనంతవరంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



వలపర్ల అంగన్‌వాడీ కేంద్రంలో..



కారంచేడులో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న తల్లులు

యద్దనపూడి/మార్టూరు/కారంచేడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య ఉంటుందని కారంచేడు ఐసీడీఎస్ కారంచేడు సెక్టార్ సూపర్‌వైజర్ హిమబిందు అన్నారు. గురువారం ఆమె మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో నిర్వహించిన జన భాగీదారి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు రంగోలీ నిర్వహించారు. తల్లులు తమ పిల్లలతో కలసి ముగ్గులు వేయడం, బొమ్మలు వేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వార మంచి విద్య, బుద్ధులతో పాటు, మంచి వ్యాయామం, మంచి పోషకాహారం కూడా అందిస్తున్నామన్నారు. మీ చిన్నారులను తప్పకుండా మీ ప్రాంతాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాయిసుజాత, కృష్ణవేణి, శివలీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు 3–6 సంవత్సరాల వయస్సున్న చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని యద్దనపూడి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత అన్నారు.

యద్దనపూడి మండలంలోని అనంతవరం, పూనూరు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో జన భాగీదారి కార్యక్రమంపై సూపర్‌వైజర్ సుజాత అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తేళ్ల రమాదేవి, బీ వసంతలక్ష్మి, కోటేశ్వరమ్మ, నవమ్మ, రమాదేవి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు మండలంలోని వలపర్ల, ఇసుకదరిశి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లల్ని, గర్భిణులకు గుర్తించారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు రాణి, రత్నాంబ, నాగశ్రీ,, పీ అనూరాధ, స్థానికులు పాల్గొన్నారు.